## డాలస్ సి.వి.బి. సలహాదారుగా ప్రసాద్ తోటకూర



డాలస్, మే 29 : ప్రవాస భారతీయుడు ప్రసాద్ తోటకూర డాలస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో సంస్థ అడ్వైజరీ బోర్డుకు ఒక డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. డాలస్ కన్వెన్షన్ సంస్థ అడ్వైజరీ బోర్డులో ఒక ఆసియన్ డైరెక్టర్‌గా ఎన్నికవడం ఇదే ప్రథమం కావడం విశేషం.

టూరిస్టులకు సహాయ సహకారాలు అందించే లక్ష్యంతో నెలకొల్పిన ఈ డాలస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ సంస్థ డాలస్ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది. ఈ వ్యాపార సంస్థను జాతీయంగా, అంతర్జాతీయంగా అభివృద్ధి చేసేందుకు గానూ అడ్వైజరీ బోర్డు సలహాలు, సూచనలు అందజేస్తుంది.

డాలస్ కన్వెన్షన్ సంస్థను అభివృద్ధి చేసే చర్యలలో భాగంగా 500 మిలియన్ అమెరికన్ డాలర్లతో ఒక హోటల్ నిర్మాణాన్ని తలపెట్టారు. కన్వెన్షన్ సెంటర్‌కు అతి సమీపంలో నిర్మించే ఈ హోటల్ కోసం స్థలాన్ని కేటాయిస్తూ డాలస్ సిటీ కౌన్సిల్ 11-2 ఓట్ల తేడాతో ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది.

ప్రవాస భారతీయుడైన ప్రసాద్ తోటకూర పలు సమాజ హిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా అమెరికాలో ప్రవాసీయులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య వంతులను చేస్తూ తన సేవా తత్పరతను దశ దిశలా చాటుకున్నారు, చాటుకుంటున్నారు.

అమెరికన్ క్యాన్సర్ సొసైటీతో పాటు టెక్సాస్ ఇంటర్నేషనల్ థియాట్రికల్ ఆర్ట్ సొసైటీ(టిఐటిఎస్) డైరెక్టర్ గానూ, పలు ఇతర సంస్థల సభ్యుడి గానూ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (ట్యాంటెక్స్) అధ్యక్షునిగానూ వివిధ పదవులు నిర్వహించారు. పలు అవార్డులు, రివార్డులు పొందారు.

ప్రస్తుతం ప్రసాద్ తోటకూర తానా కార్యదర్శిగా, ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్(ఐఎఫ్‌సి) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇప్పుడు డాలస్ కన్వెన్షన్ సంస్థ

అడ్వయిజరీ కమిటీ డెరెక్టర్‌గా ఎంపిక కావడం ప్రత్యేక అనుభూతి అని ప్రసాద్ తోటకూర అన్నారు.

## ప్రసాద్‌కు అరుదైన గౌరవం

ప్రసాద్ తోటకూర అమెరికన్ క్యాన్సర్ సొసైటీ (ఎ.సి.ఎస్.)కు ఆసియన్ సలహా మండలి డైరెక్టర్‌గా గతంలో చక్కని సేవలు అందించారు. టెక్సాస్ అంతర్జాతీయ థియేట్రికల్ ఆర్ట్ సొసైటీ, డల్లాస్ పోలీస్ చీఫ్స్ రేసియల్ ప్రొఫైలింగ్ బోర్డ్ లాంటి పలు సంస్థల్లో ఆయన సేవలు అందించారు.

ప్రస్తుతం ప్రసాద్ తోటకూర తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) కార్యదర్శిగాను, ఇండియన్ - అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్‌కు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ప్రసాద్ తోటకూర కృషికి గుర్తింపుగా పలు అవార్డులు అందుకున్నారు. అమెరికాలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వారి 'ఎక్సలెంట్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డ్ - 2007' అవార్డు తీసుకున్నారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ తెలుగు కల్చరల్ అండ్ లిటరరీ అసోసియేషన్ వారి 'ఇంటర్నేషనల్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డ్ - 2007' ప్రసాద్ తోటకూరను వరించింది. సి.నా.రె., వంశీ ఇంటర్నేషనల్ సంస్థ 'సేవా నిధి అవార్డ్ 2006'ను ప్రసాద్‌కు అందజేసి తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. 2004లో టేన్‌టెక్స్ వారి 'ఉగాది పురస్కారం', 2002లో ఢిల్లీ తెలుగు అకాడమీ నుంచి 'ఉత్తమ ఎన్నారై' అవార్డును, గ్రేటర్ డల్లాస్ ఆసియన్ అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చే 'అత్యుత్తమ కమ్యూనిటీ సేవల' అవార్డును 2001లో, కేర్ ఇంటర్నేషనల్ సంస్థ నుంచి 2001లో 'ప్రత్యేక ప్రశంస' అవార్డ్‌ను, తానా అందజేసే 'జాతీయ కమ్యూనిటీ సేవా' అవార్డ్‌ను 2001లో ప్రసాద్ తోటకూర అందుకున్నారు.

అరుదైన అవకాశాన్ని తనకు ఇచ్చినందుకు ప్రసాద్ తోటకూర డల్లాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.